TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 41 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.04.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




# తెలంగాణలోకి సీబీఐ ఎంట్రీ!

## సీబీఐ చేతికి మూడు కీలక కేసులు!




అమృత్ తెలంగాణ న్యూస్ హైదరాబాద్:సెప్టెంబర్ 03 తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకునేం దుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ సర్కార్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే తెలంగాణలో రెండు కేసులను సీబీఐ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కేసుకు సంబంధించి సీబీఐ విచారణకు ప్రభుత్వం సిఫారస్సు చేసిన విషయం తెలిసిందే. గతంలో మంథనిలో న్యాయవాద దంపతులను హత్య చేసిన ఘటనకు సంబంధించిన కేసు కూడా సీబీఐతో విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. ఈ రెండు కేసులపై ప్రస్తుతం సీబీఐ విచారణ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కేసును కూడా సీబీఐకి అప్పగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకునే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ మేరకు సిట్ దర్యాప్తును పరిశీలించడంతోపాటు సాధ్యాసాధ్యాలపై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్ పేరుతో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ఎస్ఐబీ,లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు నేతృత్వంలో మాజీ అడిషనల్ ఎస్పీ ప్రణీత్‌రావు బృందం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడింది. దేశ భద్రతకు భంగం కలిగించే విధంగా ట్రాయ్‌కు తప్పుడు సమాచారం అందించారు. పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖ రాజకీయ పార్టీల నేతల ఫోన్ నెంబర్లనుసైతం ట్యాపింగ్ చేయించినట్లు తేలింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పర్సనల్ అసిస్టెంట్, ఆఫీస్ బేరర్లు సహా ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్లను ట్యాప్ చేశారు. వీరి మధ్య జరిగిన సంభాషణలు విన్నట్లు ఇప్పటికే సిట్ గుర్తించింది. ఈ మేరకు బండి సంజయ్ సహా రాష్ట్ర బీజేపీ కార్యాల యి బేరర్ల స్టేట్ మెంట్లను సిట్ రికార్డు చేసింది.పదవీ విరమణ పొందిన ఓఎస్డీ హెూదాలో ఉన్న ప్రభాకర్ రావు,,ను ఫోన్ లీగల్ ఇంటర్‌సెప్షన్ కు డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడం కూడా కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగానే జరిగినట్లు తెలిసింది. ఈ హెూదాలో కేవలం ఏడు రోజుల వరకు మాత్రమే అనుమానిత ఫోన్లపై నిఘా పెట్టేందుకు అవకాశం ఉంటుంది. గడువు ముగిస్తే మళ్లీ రివ్యూ కమిటీ అను మతి తీసుకోవాలి. కానీ, ప్రభాకర్ రావు బృందం అందుకు విరుద్ధంగా వ్యవహరించి ఇష్టం వచ్చినట్లు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో కేవలం పదిహేను రోజుల్లోనే రాజకీయ ప్రముఖులతోపాటు సుమారు 618 ఫోన్ నెంబర్లు ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. దీంతో ఈ మొత్తం వ్యవహారంలో ఎంత మంది ఫోన్లు ట్యాప్ చేశారనే వివరాలను రాబట్టాలంటే సీబీఐ దర్యాప్తు అవసరం అనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## కామారెడ్డి జిల్లాకు నేడు సీఎం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కామారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఇటీవల కురిసి భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, రహదారులను పరిశీలిస్తారు. గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన లింగంపేటలో వరదలకు దెబ్బతిన్న కుర్దు ఆర్అండ్‌బీ బ్రిడ్జ్‌ను పరిశీలిస్తారు. అక్కడి నుంచి బయలుదేరి బుడిగిడ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, నష్టం జరిగిన తీరుపై అధికారులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం కామారెడ్డి మున్సిపాల్టీలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలిస్తారు. అలాగే ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి వరద నష్టంపై జిల్లా అధికారులతో సీఎం సమీక్షిస్తారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ జారీచేయండి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారు బుధవారం పోస్టు కార్డులు రాశారు. పదోన్నతులు, ఉద్యోగ విరమణ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలు ఏర్పడ్డాయని తెలిపారు. వాటి భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటించాలని కోరారు. గత డీఎస్సీ తర్వాత ఇప్పటికే రెండు సార్లు టెట్ పరీక్షలు జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం నేతలు హరీశ్, వీరబాబు, సునీల్, భాషా, రఘు, కిరణ్మయి, రచన, కవిత, మేఘన, రజిత, శ్రీలత, వాణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## 6న సాధారణ సెలవు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: హైదరాబాద్ చుట్టుపక్కల ఈనెల ఆరో తేదీన గణేష్ నిమజ్జనం జరగనుంది. దీంతో ఈనెల ఆరో తేదీన రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవును ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్-సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలకు సాధారణ సెలవు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. వచ్చేనెల రెండో శనివారం ఆయా జిల్లాల్లో పనిదినంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## సైబర్ నేరస్థులకు సీఎస్‌బీ చెక్




అమృత్ తెలంగాణ: డిజిటల్ అరెస్ట్ పేరిట ఒక వ్యాపారికి చెందిన రూ.30 లక్షలను దండుకోవాలని ప్రయత్నించిన సైబర్ నేరస్థుల కుట్రకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) అధికారులు అడ్డుకట్ట వేశారు. సీఎస్‌బీ డీజీపీ శిఖా గోయెల్ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన ఒక వ్యాపారిని మనీలాండరింగ్‌కు పాల్పడ్డావంటూ సైబర్ నేరస్థులు ఫోన్ ద్వారా బెదిరించారు. వీడియోకాల్ ద్వారా ఆ వ్యాపారిని బెదిరించటమేగాక ముంబయిలో నీపై కేసు నమోదైంది, నిన్ను అరెస్ట్ చేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చిందంటూ అత్యున్నత న్యాయస్థానానికి సంబంధించిందిగా పేర్కొంటూ ఓ నకిలీ పత్రాన్ని కూడా బాధితుడికి చూపించారు. ఈ కేసును ఈడీ, సీబీఐలు విచారణ జరుపుతున్నాయంటూ ఆ సంస్థల పేరిట నకిలీ అరెస్ట్ వారెంట్లను కూడా వీడియోకాల్‌లో చూపించి నిన్ను డిజిటల్ అరెస్ట్ చేశామనీ, ఎక్కడకూ కదలొద్దని బెదిరించారు. అంతేగాక రూ.30 లక్షలు తమకు పంపితే ఈ కేసు లేకుండా చేస్తామంటూ నమ్మబలికారు.

దాంతో ఆ వ్యాపారి తనకు తెలిసినవారి వద్ద బంగారం కుదువ పెట్టి రూ.30 లక్షలను ఈ సైబర్ నేరస్థులు తెలిపిన అకౌంట్‌కు పంపించాడు. దీంతో బాధితుడి మిత్రులకు అనుమానం వచ్చి సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించారు. వెంటనే రంగంలోకి దిగిన నిజామాబాద్ సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆ రూ.30 లక్షలు సైబర్ నేరస్థుల ఖాతాలోకి వెళ్లకుండా మధ్యలోనే అడ్డుకోగలిగారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు జడ్జిలు, ఈడీ, సీబీఐ, ఇతర పోలీసు అధికారుల పేరిట వచ్చే కాల్స్‌ను ఎవ్వరూ విశ్వసించరాదనీ, ఆ విధంగా కాల్స్ వస్తే వెంటనే తమకు సమాచారాన్ని అందించి సహాయపడాలని సీఎస్‌బీ డీజీ శిఖా గోయెల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కవిత - కేసీఆర్ వదిలిన బాణం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేసీఆర్ వదిలిన బాణం అని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ సందేహం వ్యక్తం చేశారు. ఆమె అన్ని అబద్ధాలే మాట్లాడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై లేనిపోని అభాండాలు వేయడం సరైందికాదని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబంలో కవిత కొత్త నాటకం ప్రారంభించారని ఎద్దేవా చేశారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు కేసీఆర్ కుటుంబం ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఆమె రాజీనామా చేయడం శుభ పరిణామంగా తాము భావిస్తున్నాయని తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు తుది నిర్ణయం తీసుకునే బృందంలో కవిత కూడా ఒకరని గుర్తు చేశారు. కవిత ప్రమేయం లేకుండా అవినీతి జరిగిందా? అని ప్రశ్నించారు.

ఐదేండ్ల ముందు కవిత రాజీనామా చేసి ఉంటే ప్రజలు అంగీకరించేవారని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిలో కవిత భాగస్వామ్యం ఉందని చెప్పారు. సంతోష్‌రావు, హరీశ్‌రావు వెనక ఉండాల్సిన అవసరం రేవంత్‌రెడ్డికి ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో ఆమె దోచుకుని, దాచుకున్నారనీ, ఇప్పుడేమో కవిత నీతి వ్యాఖ్యాలు వల్లే వేస్తున్నారని విమర్శించారు. అవినీతిపరుల విషయాల్లో తలదూర్చడం మాకిష్టం లేదని చెప్పారు. అవినీతి పరులను ఒకే కోణంలో చూస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఉండదని అనుమానం వ్యక్తం చేశారు. కవిత అమెరికా వెళ్లి రాగానే తన వైఖరి ఎందుకు మార్చారని ప్రశ్నించారు. ఇప్పుడు తన బానాన్ని కేటీఆర్‌పై కాకుండా హరీశ్‌రావుపై ఎందుకు ఎక్కు పెట్టారని ఆయన ప్రశ్నించారు.

ప్రతి మండలంలో రెండు ఎంపీటీసీ స్థానాలను ఇవ్వండి : మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వికలాంగుల వినతి


స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలంలో రెండు ఎంపీటీసీ స్థానాలను వికలాంగులకు కేటాయించాలని వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ కోరింది. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్‌ను కలిసి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంలో తగిన చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విధుల్లో చేరిన లెఫ్టినెంట్ జనరల్ హార్పల్ సింగ్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడిగా నియమితులైన లెఫ్టినెంట్ జెనరల్ కల్నల్ హార్పల్‌సింగ్ సోమవారం విధుల్లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసేందుకు రూపొందించిన ఎస్ఎల్‌బీసీ పనుల పునరుద్ధరణ కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అంతకు ముందు లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారు అదిత్యా దాస్‌నాథ్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సహాయ కార్యదర్శి కె శ్రీనివాస్‌తో పాటు ఈఎన్సీలు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్‌బాబును ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టభద్రుడైన లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్‌సింగ్ టన్నెల్ నిర్మాణ రంగంలో అపార అనుభవం గడించిన దష్ట్యా ఆయన్ను ఈ శాఖలో నియమించిన విషయం విదితమే. ముఖ్యంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు ఫ్లోరోసిస్ బారిన పడిన నల్లగొండ జిల్లా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో సర్కారు ఈ నియామకం చేసింది. ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం తవ్వకంలో జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం, లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్‌సింగ్ అనుభవాన్ని వినియోగించుకు నేందుకు వీలుగా ఈ నియామకం చేపట్టారు.



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం సంబంధిత జిల్లా అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించి, వరద ప్రభావిత ప్రాంతాలలో తక్షణ సహాయక చర్యలు , పునరుద్ధరణ పనుల పై సమీక్షించారు.



అమృత తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల వచ్చిన వరదల కారణంగా కలిగిన నష్టాలను సమీక్షించి, అన్ని శాఖలకు సూచనలు చేశారు: ప్రభావిత ప్రాంతాలలో రోడ్ల రవాణా సౌకర్యాలను తక్షణమే పునరుద్ధరించడం వరద బాధిత గ్రామాలలో తాగునీటి సదుపాయాలను కల్పించడం జరిగిన నష్టాలను వెంటనే అంచనా వేసి మరమ్మతులు చేపట్టడం శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని ప్రత్యేకంగా హితవు పలికారు. ప్రభావిత కుటుంబాలకు సమయానుకూలంగా సహాయం , పునరావాసం అందించేందుకు అధికారులు కలిసి పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి ఏసీ రెవెన్యూ, సీఈఓ జడ్‌పీ, డీపీఓ, ఆర్ / బీ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ, పబ్లిక్ హెల్త్ శాఖల ఇంజనీర్లు, ఈఈ గ్రిడ్, మున్సిపల్ కమిషనర్, డీఎల్పీఓలు మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.

## అర్హత కలిగిన జీపీఓ లకు నియామక ఉత్తర్వుల పంపిణీ”



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అర్హత కలిగిన జీపీఓ లకు నియామక ఉత్తర్వుల పంపిణీ”ని సమీక్షించడానికి, రెవెన్యూ/CCLA కార్యదర్శి బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జీపీఓ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ హైటెక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నారని తెలిపారు . అభ్యర్థులు హైదరాబాద్‌కు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జిల్లాల వారీగా ఎంపికైన అభ్యర్థులకు ముందుగానే సమాచారం అందించి, సమయానికి హైటెక్స్‌కు చేర్చాలని ఆదేశించారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి మహిళా మృతి.



మృతురాలు అన్నపూర్ణ

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 03 జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం గోండుగూడెంకు చెందిన చాకటి అన్నపూర్ణ (37) అను మహిళ రంగసాగర్ గ్రామ శివారులో ద్విచక్రవాహనం పై వెళుతుండగా అదుపుతప్పి కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. మంగళవారం దూరపు బంధువైన తోడసం జాన్సన్ ద్విచక్రవాహనంపై జగిత్యాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మృతురాలి భర్త చాకటీ చిత్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి.



మృతుడు చిన్నయ్య

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 03 జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన లింగాల చిన్నయ్య (52) అనే రైతు వ్యవసాయ పనులకు వెళ్లి విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు బసంత్ నగర్ ఎస్‌ఐ ఆర్. స్వామి తెలిపారు. మంగళవారంబయటకు వెళ్లిన చిన్నయ్య బుధవారం వరకు ఇంటికి రాకపోవడంతో, బావి వద్దకు వెళ్లి చూడగా విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందిఉన్నట్లు చూసి మృతుని భార్యసుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## ఇబ్రహీంపట్నం ఎంపీడీవో వేములకుర్తి గ్రామ సందర్శన



గోదావరి నది గాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఇబ్రహీంపట్నం అమృత తెలంగాణ సెప్టెంబర్ 3 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో బుధవారం ఎంపిడిఓ మహమ్మద్ సలీం గ్రామ సందర్శన చేశారు. వినాయక నిమజ్జనానికి సంబంధించిన గోదావరి నది ఘాట్లను పరిశీలించి, నిమజ్జనం సజావుగా జరిగేందుకు హై మాస్ లైట్లను అమర్చాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు. అంతర్గత రోడ్లలో ప్లాంటేషన్ సైట్లను పరిశీలించి, ప్రతి ఇంటికీ పూల మొక్కలు నాటి సంరక్షించాలని అభివృద్ధి కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గూడూరు శ్రీకాంత్ పలువురు అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్ స్వాగతిస్తున్నా: తుల ఉమ



మాట్లాడుతున్న తుల ఉమా

మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 03 మెట్ పల్లి రూరల్ మండలం మారుతినగర్ లో మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తుల ఉమా మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ విధించిన సస్పెన్షన్ ను తాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కవిత మాట్లాడిన మాటలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నాయని, బీఆర్ఎస్ ఒక ఉద్యమ పార్టీ అని, అలాంటి పార్టీపై ఆమె వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అన్నారు కేసీఆర్ గొప్ప ఉద్యమకారుడే కాదు గొప్ప నాయకుడని ఆమె అన్నారు.

## అంతర్గాం ఆశా వర్కర్ కు 3 లక్షల సీఎం సహాయనిది.



చెక్కు అందజేస్తూన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్03 జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామానికి చెందినఆశా వర్కర్ మహంకాళి అశ్విని మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ,ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థానిక నాయకులు ఆమె విషయాన్ని జగిత్యాలఎమ్మెల్యే డాక్టర్‌సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, సీఎం సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం 3 లక్షల రూపాయల ఎల్వోసీని అశ్విని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్వోసీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు అశ్విని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కొనసాగుతున్న ఎరువుల సంక్షోభం..

తుంగతుర్తి : అమృత్ తెలంగాణ: యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారు. రాత్రనకా.. పగలనకా.. విక్రయ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు అదును దాటుతుండటం, మరోవైపు యూరియా దొరకకపోవడం రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నది. మొన్నటి వరకు ఓపిగ్గా బస్తాల కోసం బారులు తీరిన రైతుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. ఓపిక నశించిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారు. వ్యవసాయ పనులు మానుకొని రైతులు, ఇంటి పనులు మానుకొని మహిళలు, పాఠశాలలకు వెళ్లకుండా విద్యార్థులు ఆయా కేంద్రాల వద్ద క్యూలో పడిగాపులు కాస్తున్నారు. పలుచోట్ల తొక్కిసలాటలు, తోపులాటలు జరుగుతున్నాయి. వర్షాలు పడుతున్నా లెక్కచేయకుండా తడుస్తూ క్యూలో పడిగాపులు పడుతున్నారు. రోజంతా లైన్‌లో ఉన్నా యూరియా బస్తా దొరకని వారు నిరాశతో వెనుదిరిగిపోతున్నారు. యూరియా కోసం రైతులు బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేశారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలి, అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 3 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎస్‌ఐ అనిల్ వినాయక నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో శోభాయాత్రలలో అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లే, నిమజ్జనం కూడా క్రమబద్ధంగా, ఎలాంటి అల్లర్లు లేకుండా చేసుకోవాలని వినాయక ఉత్సవ కమిటీలకు సూచించారు. డిజెలు, అధిక శబ్దంతో ఇబ్బంది కలిగించవద్దని, ఎదురెదురు శోభాయాత్రలతో గొడవలకు దిగేవారిపై కేసులు తప్పవని తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలి..

భువనగిరి : రాయగిరిలో కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి యాదవ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బుధవారం భువనగిరి మున్సిపల్ పరిధిలోని యాదగిరి మల్లికార్జున దేవాలయంను కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం భద్రాచలం కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పొతంశెట్టి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మేడపైన మల్లేష్, సామల రవీందర్, ఎం డి పసిహుద్దీన్, బత్తిని జితేందర్, మేకల వెంకటేష్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటా బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి....

### వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన ......



నందన్ వెళ్లే రోడ్డు పూర్తిగా వర్షానికి గండి పడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం



వర్షంలో తడుస్తూ వరద ప్రభ్యావిత ప్రాంతాలను పరిశీలించిన బీజేఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో భారీ వర్షాలకు గ్రామంలో దేవుని చెరువుకు గండిపడి తెగిపోవడంతో ఆప్రాంతాన్ని అధికారులతో కలిసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పరిశీలించారు. చెరువు కట్ట మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. చెరువు దిగువ పంటపొలాలు ముంపుకు గురవడంతో వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చెరువు కట్ట తెగిపోవడంతో గంగపుత్రులు సైతం నష్టపోయారని వారికి కూడా నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, తాసిల్దార్ శ్రీకాంత్, నాయకులు శనిగరపు చిన్నయ్య, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు దత్తురాం,

సుధాకర్, గంగారం, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ పటేల్, మహిపాల్, సాయన్న, భోజన్న, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిసీసీ అధ్యక్షుని కలిసిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షులు పత్తిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

హైదరాబాద్ జిల్లా లోని తెలంగాణ ప్రదేశ్( పీసీసీ) కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ను హైదరాబాద్ లోని వారి నివాసం లో మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి,నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మర్యాద పూర్వకంగా కలిసి నిర్మల్ జిల్లాలో కురిసిన వర్షాలపై పంట నష్టం పై సమాలోచనలు జరిపారు . నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయాలనీ పిసిసి అధ్యక్షులు సూచించారు. ఈ కార్యక్రమంలో అడెల్లి టెంపుల్ చైర్మన్ సింగం భోజగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ అయిర నారాయణ రెడ్డి, సారంగాపూర్



పీసీసీ అధ్యక్షుని మర్యాదపూర్వకంగా తన అనుచరులతో కలిసిన మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,

మండల నాయకులు అడెల్లి రాజేశ్వర్ రావు, ఉట్ల రాజేశ్వర్, లక్ష్మణు,సాయిబాబ. పాల్గొన్నారు

# చినుకు పడితే చిత్తడే

## అధ్వాన్నంగా మంజంపల్లి చల్లపల్లి రోడ్డు



ఇక్కట్లు పడుతూ వాహన దారులు

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 03 ఏళ్లు గడుస్తున్నా ఉమ్మడి వెలగటూర్ మండలం మంజంపల్లి, చల్లపల్లి వరకు ఉన్న రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారి ప్రమాదకరంగా మారింది. వర్షం కురిస్తే రోడ్డు చెరువును తలపిస్తుందని, ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోయారు. సోమవారం గోదావరి నది నుండి చేపలను తరలించే ఆటో రోడ్డుపై గుంతలో చిక్కుకుంది. గతంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించినా, ఆయన అధికారులతో మాట్లాడినట్లు నాయకులు తెలిపినా రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామస్తులు అసహనానికి గురవుతున్నారు. ప్రమాదాలు జరిగినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే అధికారులు స్పందించి రోడ్డుకు మోక్షం కల్పించాలని వేడుకుంటున్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి: ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి



విద్యుత్ షాక్ తో మృతి చెందిన చెదలు భూమన్న ఫైల్ ఫోటో

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 3 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామపుర్ గ్రామంలో బుధవారం చెదలు భూమన్న(70) అనే వృద్ధ రైతు విద్యుత్ షాక్‌తో మృతిచెందారు. ఇంట్లోని విద్యుత్ వైరు కట్ అయి, ఇన్సులేషన్ తొలగిపోవడంతో వర్షం పడుతున్న సమయంలో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో అక్కడికక్కడే మరణించిన భూమన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు క్యాతం తిరుపతి కోరారు.

# ఆదిలాబాద్ పట్టణంలో ప్రతిష్టించిన వివిధ గణనాథులను అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ దర్శించుకున్నారు



గణేశుని కి పూజ చేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కుమార్ పెట్ లోని గణనాథునితో పాటు సంజయ్ నగర్ లో ప్రతిష్టించిన వినాయకులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసిన, అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను యువకులు ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు. మన హిందూ ధర్మ పరిరక్షణతో పాటు హిందువుల ఐక్యమత్యానికి వినాయక నవరాత్రి ఉత్సవాలు స్ఫూర్తినిస్తుందన్నారు. వీరితో పాటు నాయకులు లాలా మున్నా. దినేష్ మతోలియ. ఆదిత్య పాల్గొన్నారు

# నిధులు కేటాయింపుతో హర్షం..

పెద్దవూర :అమృత్ తెలంగాణ: ఉపాధ్యాయ దినోత్సవానికి నిధులు మంజూరు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ ప్రభుత్వానికి నల్గొండ జిల్లా అవార్డు టీచర్స్ అసోసియేషన్ తరుపున జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వడిత్య వెంకట్రామ్ నాయక్, నన్నూరి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు ఒక ప్రకటన లో తెలిపారు. సెప్టెంబర్ 5నడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండల మరియు జిల్లా స్థాయిలో నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ నిర్వహణకు గాను ప్రతి మండలానికి రూ.5000లు, ప్రతి జిల్లాకు రూ.15000 ల చొప్పున నిధులు మంజూరు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.

# మెట్ పల్లిలో ఈ నెల 6న వినాయక నిమజ్జనం.




మున్సిపల్ కమిషనర్ మోహన్

జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో ఈ నెల 6న గణేష్ నిమజ్జనం నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ఎస్పీ, కలెక్టర్లు ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం మెట్ పల్లి ఆర్డివో, డిఎస్పీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ సంయుక్తంగా సమావేశమై, ఈ నెల 6వ తేదీన నిమజ్జనం జరుపుకోవాలని నిర్ణయించారు.

# అదిలాబాద్ ప్రెస్ క్లబ్ వినాయకుడిని దర్శించుకున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి సన్మానిస్తున్న మీడియా మిత్రులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గణనాథుడి సేవలో శ్రీకాంత్ రెడ్డి వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాథుడిని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్ రెడ్డి సోమవారం రాత్రి దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మండప నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట మావల మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, గణేష్ మండప నిర్వాహకులు మీడియా మిత్రులు పాల్గొన్నారు

# భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతుల ఏవరు ఆందోళన చెందొద్దు, ప్రభుత్వం అండగా ఉంటుంది - మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బోథ్ నియోజకవర్గంలో దాదాపుగా 4704 రైతుల 7వేల 484 ఎకరాలు, పంట నష్టపోయింది – ఆడే గజేందర్ బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు మండలంలోని కజ్జర్ల, రుయ్యాడి గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి గారితో కలిసి పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని ప్రస్తుత పరిస్థితులను ఆడే గజేందర్ మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి గారికి తెలిపారు దాదాపుగా దాదాపుగా 4704 రైతుల 7వేల 484 ఎకరాలు, పంట నష్టపోయింది తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి గమాట్లాడుతూ నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు అని తెలిపారు క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతులను కలిసి వారి పంట పొలాలను పరిశీలించి దైర్యం చెప్పారు, క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ అధికారులు పక్కగా నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు మరియు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లను కూడా పరిశీలించి సంబంధిత శాఖ అధికారాలతో మాట్లాడారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, త్వరగా మరమ్మతులు చేసే విధంగా చూస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తిమ్మాపూర్ ఫన్నీ గయ్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ



కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 03 మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలోని ఫన్నీ గయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు,పూజలో మహిళామ్మ తల్లులు పాల్గొన్నారు, అనంతరం గ్రామ ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమం జరిపించారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాలుగోన్నారు. ఆధ్యాత్మికత ఉట్టి పడేలా కార్యక్రమాలు చేసిన యూత్ సభ్యులను పలువురు అభినందించారు,ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్, సొసైటీ చైర్మన్ బాస శ్రవణ్, నోముల రంజిత్, రాజేషుని రాజకుమార్,కమిటీ సభ్యులు రాజు, సాయికుమార్, దేవేందర్, సాగర్, వినోద్, సాయిరాం, సతీష్, భూమేష్, నరేష్, రఘు , గ్రామప్రజలు పాల్గొన్నారు

# గోదుర్ లో ఫ్రెండ్షిప్ గాజుల పండగ







గాజులు ధరించిన మహిళలు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 3 మండలంలోని గోదురు గ్రామంలో మాల సంఘ భవనంలో అంబేద్కర్ కాలనీ మహిళలు అందరూ కలిసి ఫ్రెండ్షిప్ గాజుల పండుగ నిర్వహించుకున్నారు, కార్యక్రమంలో ఒకరికి ఒకరు పసుపు కుంకుమలు, పువ్వులు ధరించుకొని,గాజులు వేసుకొని, నోరు తీపి చేసుకొని పండగ జరుపుకున్నారు అనంతరం భోజనాలు ఏర్పాటు చేసుకొని అందరూ కలిసి భోజనం చేశారు, ఆటపాటలతో కబడ్డీ ,కోకో ఆటలాడుతూ ఆహ్లాదకర వాతావరణన్ని సంతరించుకునేలా స్నేహభావాలని పెంపొందించుకునేలా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు, సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకొని డాన్సులు చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు, అందరూ స్నేహభావాలతో కలిసిమెలిసి ఉండే విధంగా ఆదర్శంగా నిలిచారు ఇట్టి కార్యక్రమంలో టీ లక్ష్మి, గుండ నవిత దావితి మౌనిక, గుండ హేమలత, ఇంద్రాలసునీత, భూరం వరలక్ష్మి, గుండరజిత, భూరం వసంత,తెలుకంటి రాజలక్ష్మి,రాజశ్రీ, కాయితి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం రాత్రి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం, గ్రామాల్లో పారిశుధ్య పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల కు సంబంధించిన వివరాలను హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన వెంట వెంటనే పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం పర్యవేక్షించి, ఇండ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. నిర్మాణానికి డబ్బులు లేని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళా స్వయం సంఘాల ద్వారా రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని వెంటనే పూర్తిచేయాలన్నారు. శాఖల వారీగా కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యం, నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటిన వెంటనే సంబంధిత సైట్ లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో మొక్కలు నాటే ప్రక్రియ దాదాపు పూర్తి అయ్యిందని, మిగిలిపోయిన లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇటీవలి భారీ వర్షాలు కురిసినందున గ్రామాల్లో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ కూడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామాల్లో, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయాలన్నారు. నీరు అధికంగా నిల్వ ఉండే చోట దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. ఇటీవలి జిల్లాలో భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించినప్పుడు అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, వారికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నందుకు అధికారులందరిని కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, పంచాయతీ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో విజయలక్ష్మి, పిడి హౌసింగ్ రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో పర్యటించిన అంబెడ్కర్ వర్సిటీ డైరెక్టర్



ఆదిలాబాద్.అమృత్ తెలంగాణ: డా.బీఆర్ అంబెడ్కర్ యూనివర్సిటీలో సమత సపోర్ట్ స్కీం కింద గిరిజనులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత విద్యను అందించనున్నట్టు అంబేద్కర్ యూనివర్సిటీ స్టూడెంట్ సర్వీస్ డైరెక్టర్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని సందర్శించారు. అడ్మిషన్ల పెంపుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఇక్కడి సిబ్బందికి సూచించారు. అనంతరం డిగ్రీ కళాశాల సైన్సెస్ ప్రిన్సిపల్ సంగీతతో కలిసి పలు విషయాలను చర్చించి నూతన కోర్సుల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రాష్ట్ర స్టూడెంట్ సర్వీస్ డైరెక్టర్ వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రెగ్యులర్ గా చదవలేని విద్యార్థులకు విద్యను అందిస్తుందని అన్నారు. ఉచిత విద్య గోండ్, కోయ, చెంచు ఇతర గిరిజన వర్గాల విద్యార్థులకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్ ఎట్ యువర్ డోర్ స్టెప్ ద్వారా నాణ్యమైన సేవలను అందించేల వసతుల కల్పనకు కృషి కోసం రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పర్యటిస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీ ద్వారా అందించే పుస్తకాలు పోటీపరీక్షలకు సైతం సన్నద్ధమయ్యేలా ఉపయోగపడుతాయన్నారు. రెగ్యులర్ వారితో పోటీ పడేల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. అడ్మిషన్లు పెంచేందుకు గాను రీజనల్ సెంటర్లను సందర్శించి ఇక్కడి వసతులు, ఇతర సౌకర్యాల గురించి తెలుసుకుంటున్నామన్నారు. అదే సందర్భంలో నూతన పథకాల గురించి కూడా విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ లో కొన్ని సమస్యలను గుర్తించడం జరిగిందని వాటిని కూడా అధిగమిస్తామని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు కొన్ని కోర్సులు ప్రవేశపెట్టాలని కోరగా ఆ దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సీఎస్.టీడీ వెంకటరమణ, ప్రొఫెసర్ రవీందర్, వర్సిటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జగ్రామ్, వర్సిటీ సిబ్బంది అనిల్, హరిదాస్, సయ్యద్ శంషీర్ అలీ, తబ్రేజ్, రాంలకన్, అజీజా పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో త్రిశూల్ గణేష్ మండల్ జందాపూర్ గ్రామం లక్ష 30000 పలికిన లడ్డు వేలం



లడ్డు వేలం దక్కించుకున్న రాళ్ల బండి అనిల్ దంపతులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ గ్రామీణం న్యూస్ వేలం పాట లో సొంతం చేసుకున్న రాళ్ల బండి అనిల్ అదిలాబాద్ గ్రామీణ మండలం లోని జందాపూర్ గ్రామం సిద్ధార్థ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల గణేష్ గత 2022 సంవత్సరం నుండి లడ్డు వేలం జరుగుతుంది 16, వేళ 501 రాళ్లమండి అనిల్ దక్కించుకున్నాడు 2023 సంవత్సరంలో తొగరి దయాకర్ ఎం పి ఎస్ ఓ 26వేల 501 2024 సంవత్సరంలో ముత్యాల రవీందర్52 వేల 501 దక్కించుకున్నారు 2025 సంవత్సరంలో రికార్డు స్థాయిలో లడ్డు వేలం పలికింది వినాయకుని ఆశీస్సులు ఉంటాయని నమ్మకం వేలం గత ఐదు సంవత్సరాలు నుండి లడ్డు ఎవరైతే తీసుకున్నారో వారికి మంచిగా జరిగింది ప్రజల నమ్మకం సంతనం లేని వారికి సంతానం కలిగి చేశారు వినాయకుని కృప వల్ల కోరుకున్న పనులు జరుగుతున్నాయని ప్రజలు నమ్ముతున్నారు తాజా మాజీ సర్పంచ్ పసుల గంగాధర్ మాట్లాడుతూ సర్పంచ్ గా ఉన్నప్పటి నుంచి చూస్తున్న లడ్డు వేలం చాలా ప్రసిద్ధి గాంచిందని లడ్డు తీసుకున్న వారికి మంచిగా జరిగిందని తెలిపారు ప్రతిరోజు అన్నదానం నిర్వహించడం ఉత్సవ కమిటీని అభినందించారు ఉత్సవ కమిటీ సభ్యులు తాజా మాజీ సర్పంచ్ పసుల గంగాధర్ సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బిసి రిజర్వేషన్ బిల్లులను గవర్నర్ వెంటనే ఆమోదించాలి..



జన్నారం :అమృత్ తెలంగాణ: గవర్నర్ బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని, బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరు చంద్రయ్య అన్నారు. గురువారం జన్నారంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలోని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, పురపాలికలు, నగరపాలక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50% పరిమితిని ఎత్తివేస్తూ బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన పంచాయతీరాజ్ పురపాలక చట్టాల సవరణ బిల్లులు రెండింటిని రాష్ట్ర ప్రభుత్వము మంగళవారం రాజభవన్ కు పంపించిందన్నారు. ఆదివారం శాసనసభలో సోమవారం శాసనమండలిలో ఈ బిల్లులు ఆమోదం పొందాయన్నారు. వీటిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం కోసం మంగళవారం ఉదయం రాజ్ భవన్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందన్నారు. సోమవారం ఉదయమే రాష్ట్ర మంత్రులు అఖిలపక్ష నేతల బృందం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసి బిల్లులను ఆమోదించాలని ప్రత్యక్షంగా కలిసి కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ వద్దకు చేరిన రెండు బిల్లులపై న్యాయ సలహా తీసుకోవాలని గవర్నర్ నిర్ణయించినట్లుగా తెలుస్తోందన్నారు.

వెంటనే గవర్నర్ బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య , మూల భాస్కర్ గౌడ్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పి రోడ్డున పడ్డ గురుకులాలు..


తుంగతుర్తి : గురుకులాలు గాడి తప్పి రోడ్డున పడ్డాయని, రాష్ట్రంలో పాలకులకు విద్యార్థుల గోస కనిపించడం లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ అలసత్వం,అధికారుల నిర్లక్ష్యంతో ఏడాదిలోనే గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని స్థానిక గిరిజన పాఠశాలలో 600 మంది విద్యార్థులకు నాలుగే బాత్రూంలు ఉండడం గురుకులాల పరిస్థితికి అద్దం పడుతుందని పాఠశాల ప్రారంభించి నెలలు గడుస్తున్న ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యార్థులు చదువులకు ఆటంకం కలుగుతుందని అన్నారు. అనేక గురుకులలో అపరిశుభ్రత కొట్టుమిట్టాడుతున్నాయని గురుకులాల విద్యార్థుల పరిస్థితులను చక్కబెట్టే నాథుడే లేడని విమర్శించారు. పర్యవేక్షణ లోపం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆయన అన్నారు. జైల్ల కంటే గురుకులాల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు

# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!




తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ




సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్ స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్



తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పోస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫోటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



ఈశాన్యామహేశ్వరి

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com